రిపోర్టర్లు కావలెను

ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు

9908862557



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ప్రకాశం



జిల్లా వార్తలు

శనివారం | 30-5-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 685 పేజీలు: 2 వెల : రూ.2




## పేట్రేగిపోతున్న..

# మెడికల్ మాఫియా



ఒంగోలు బ్యూరో, మే 29 (జాతీయ వార్త):
అమాయక ప్రజల ప్రాణాలతో ఫార్మా డ్రగ్ మాఫియా చెలగాటమాడుతోందా.. ధనార్జనే ధ్యేయంగా ఇష్టారీతిన ఎక్స్పైరీ మందులను విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటుందా... చదువురాని, ఎక్స్పైరీ డేట్ అంటే ఏంటో తెలియని అమాయకులనేటార్గెట్ చేసుకుందా... అంటే అవుననే సమాధానం రాక మానదు. కందుకూరు నియోజకవర్గంలో అనేకదుకాణాల్లో డ్రగ్ మాఫియా సిండికేట్ కాలం చెల్లిన మందులతో పాటు నకిలీమందులను అధికంగా విక్రయిస్తూ మనుషుల ఆరోగ్యంతో ఆటలాడుకుంటోంది.చిన్నచిన్న జబ్బుల కోసం దవాఖానాలకు వెళ్లకుండా మెడికల్ షాపులకు వెళ్లే వారినేటార్గెట్ చేసుకుంది. వేరేవారి పేరిట ఉన్న బీ-ఫార్మసీ సర్టిఫికెట్లను కొనుగోలు చేసి..మెడికల్ షాపులను నెలకొల్పి అక్రమార్జనకు దిగుతున్నారు. ఆసుపత్రలతో సైతం కుమ్మక్కై ధరలను ఇష్టారీతిన పెంచేస్తూ జేబులు నింపుకుంటున్న పరిస్థితి.నిద్ర'మత్తు'లో జోగుతున్న డ్రగ్ కంట్రోల్ అధికారుల పర్యవేక్షణా లోపం స్పష్టంగాకానవస్తున్నా.. ఎవ్వరూ నోరుమెదపకపోవడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనాఅధికారులు మేల్కొని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారి భరతం పట్టాలనిమేధావులు కోరుకుంటున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరమైంది ఆరోగ్యం. ఏదైనా ఆరోగ్య సమస్య వస్తేముందుగా డాక్టర్ తర్వాత మెడికల్ దుకాణాలకే ప్రాధాన్యతనిస్తారు. ఇదే విషయాన్నిఆసరాగా చేసుకొని, నియోజకవర్గంలో మెడికల్ షాపుల దందా ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్నారు. సిండికేట్లుగా మారి, ఆసుపత్రులతో కుమ్మక్కై ప్రజలను దోచుకునేందుకుసిద్ధమవుతున్నారు. డిస్కౌంట్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారు. నకిలీమందులను మార్కెట్లోకి తీసుకువస్తూ ప్రజల ఆరోగ్యాలకు ముప్పు తెస్తున్నారు.కాలం చెల్లిన మందులను ఆమాయక ప్రజలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. డ్రగ్ కంట్రోల్ నిబంధనలను పాతరేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కాలం చెల్లుతున్న మందుల పట్ల జాగ్రత్త వ్యవహరించాల్సిన వారేయదేచ్ఛగా విక్రయిస్తూ జనాన్ని దోచుకుంటున్నారు. డ్రగ్ కంట్రోల్ నిబంధనలోకాలం చెల్లిన మందులు అమ్మబడవు అనే నోటీసుబోర్డులు పెట్టాల్సిన చోటేఅక్రమార్జనకు తెరతీస్తున్నారు. మామూళ్లకు అలవాటుపడ్డ డ్రగ్ అధికారులు తనిఖీల నిర్వహించకపోవడంతోమెడికల్ మాఫియా మరింతగా రెచ్చిపోయి ప్రజల ప్రాణాలతో దందాను సాగిస్తున్నారు.

### లైసెన్స్ ఒకరిది.. దందా వేరొకరిది..

పలు మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధనలకు పాతరేస్తున్నారు. మెడికల్‌దందాలో భారీగా లాభాలు ఉండడంతో పలువురు నిబంధనలకు గాలికివదిలేస్తున్నారు. లైసెన్స్ ఒకరి పేరిట ఉంచుకుని దందా వేరొకరు చేస్తూ రెచ్చిపోతున్నారు. మరి కొంతమంది ఫార్మసిస్టు సర్టిఫికెట్లు అద్దెకు తీసుకుని వారికినెలనెలా డబ్బులు చెల్లిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కందుకూరు పట్టణం మరియు నియోజకవర్గ వ్యాప్తంగా 100 పైగా మెడికల్ షాప్లు ఉండగా.. వారిలో కొంతమంది అర్హత లేకుండానే మెడికల్‌షాపులు నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతంత మాత్రంగా చదువుకున్నవారే మెడికల్ షాపుల్లో ఫార్మసిస్టులుగా వ్యవహరిస్తున్నారు. మరికొన్ని షాపులలోవైద్యుడు రాసిన మందులకు వైద్యుడికి, నిర్వాహకుడికి కమిషన్ తీసుకోవడంఆనవాయితీగా వస్తోంది. అదేవిధంగా చాలా వాటిలో నాసిరకం మందుల విక్రయాలుజోరుగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. నిబంధనలను గాలికొదిలేసి డబ్బుదండుకునేందుకు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

### నకిలీ మందులు..

ప్రజలు ఆరోగ్యానికి ఎంతైనా ఖర్చుపెడతారని భావించిన మెడికల్ మాఫియాకేటుగాళ్లు ఫార్మా కంపెనీలతో కుమ్మక్కై నకిలీ మందులను మార్కెట్లోకితీసుకువస్తున్నారు. ఎంఆర్పీ వారికి ఇష్టం వచ్చినట్లు పెట్టి డబ్బులు దండుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. నిబంధనలను గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలతోచెలగాటమాడుతూ యదేచ్ఛగా విక్రయాలు చేస్తున్నారు.

### కాలం చెల్లిన మందులు..

ప్రధాన ప్రాంతాలలో సామాన్య ప్రజలను ఆసరాగాచేసుకొని కాలం చెల్లిన మందుల విక్రయాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. మందులపైఅవగాహన లేని వారిని టార్గెట్ చేస్తే మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు. చిన్న చిన్నక్లీనిక్ పేరుతో వాటిని ప్రజలకు అందిస్తూ ఆరోగ్యాన్ని ఆపదలో పడేస్తున్నారు.

### ఆసుపత్రులతో కుమ్మక్కై...

ప్రధాన ఆసుపత్రులతో పలు మెడికల్ షాపు నిర్వాహకులు కుమ్మకై ధరలుపెంచుతూ ఇష్టారీతిన విక్రయాలు చేస్తూ దందాలను కొనసాగిస్తున్నట్లు విమర్శలువస్తున్నాయి.

* పలు మెడికల్ షాపుల్లో జోరుగా కాలం చెల్లిన, నకిలీ మందుల విక్రయాలు
* ప్రజల ప్రాణాలతో చెలగాటం
* ఫార్మాసిస్ట్ లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది
* ఆస్పత్రులతో కుమ్మక్కై ఇష్టారీతిన ధరలు
* అమాయక ప్రజల ప్రాణాలకు విలువ లేదా?
* షాపుల ఎదుట నో ఎక్స్పైరీ సేల్ బోర్డులు ఎక్కడ?
* డ్రగ్ కంట్రోల్ అధికారుల పర్యవేక్షణ కరువు
* మామూళ్ల మత్తులో డ్రగ్ అధికారులు



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక



# జూన్ 1న పొగాకు బోర్డు రాయబారం

* ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయండి * కుంటిసాకులు చెప్పి గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు * పంట ఎక్కువ పండిందనేది సాకు మాత్రమే * పొగాకు పంట ద్వారా ప్రభుత్వానికి ఏటా 80 వేల కోట్ల ఆదాయం * ప్రభుత్వాలు మాత్రం రైతులను పట్టించుకోవడం లేదు * రైతులు ఏకంగా ఉండి పోరాడాలి * రైతు సంఘం జిల్లా కార్యదర్శి జయంతి బాబు పిలుపు * పొగాకు వేలం కేంద్రం సందర్శన



**కందుకూరు,మే 29 (జాతీయవార్త):** పొగాకు రైతులకు కుంటి సాకులతో గిట్టుబాటు ధరలు వ్యాపారులు ఇవ్వడం లేదని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జయంతి బాబు చెప్పారు. శుక్రవారం కందుకూరు పట్టణంలోని 26వ పొగాకు వేలం కేంద్రాన్ని రైతు సంఘం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జయంతి బాబు మాట్లాడుతూ గిట్టుబాటు ధర ఎందుకు ఇవ్వడం లేదని రైతుల అడిగితే పొగాకు ఎక్కువ పండిందని సాకుగా చెబుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో 100 మిలియన్ల పొగాకును పండించడానికి పొగాకు బోర్డు అనుమతిస్తే అక్కడ కేవలం 85 మిలియన్ల పొగాకు మాత్రమే పండింది. కర్ణాటక రాష్ట్రంలో పంట తక్కువగా పండింది కాబట్టి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి కదా అక్కడ ఇవ్వడం లేదు అంటే ఎక్కువ పండిందనే మాట కేవలం సాకు మాత్రమేనని జయంతి బాబు చెప్పారు. రైతులు లో గ్రేట్ పొగాకు పండిస్తే మేలిమిగ్రేడ్లు పండిస్తే రైతులకు మంచి



ధర ఇచ్చేవాళ్లం కదా అని వ్యాపారాలు చెబుతారు. నాణ్యమైన పొగాకు పండిస్తే ఆపొగాకు మాకు అవసరం లేదంటున్నాడు. లో గ్రేడ్ పొగాకు కొంటాం అంటున్నారు. ఎవరైనా నాణ్యమైన పొగాకులను కావాలని కోరుకుంటారు గాని లో గ్రేట్ పొగాకు ఎవరైనా కావాలని కోరుకుంటారని ఆయన ప్రశ్నించారు. అష్ట కష్టాలు పడి పంట పండించి దానిని వేలం కేంద్రాలకు తెస్తే కొనుగోలు చేయకుండా తిప్పి పంపిస్తున్న పరిస్థితి దారుణంగా ఉందని ఆయన అన్నారు. రైతులు ఐక్యంగా ఉండి గిట్టుబాటు ధర కోసం పోరాటం చేయక తప్పదని తెలిపారు. పొగాకు రైతులు గిట్టుబాటు ధరలు లేక నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాలు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని తెలిపారు. పొగాకు ద్వారా సంవత్సరానికి 80 వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంటే ఆ డబ్బుల్లో కనీసం మార్కెట్లో పోటీ కల్పించడానికి 500 కోట్ల రూపాయలు అప్పుగా ఇవ్వడానికి కూడా ప్రభుత్వాలు సిద్ధం కావడం లేదని తెలిపారు. 500 కోట్లు రైతులు కోసం అప్పుగా ఇస్తే ఆ డబ్బులు తిరిగి చెల్లిస్తాడని ఆయన తెలిపారు. ప్రభుత్వాలు రైతులు కోసం డబ్బులు ఇవ్వదు కానీ కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడే విధంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. బ్యాంకులలో లోన్లు తీసుకొని వేలు లక్షల కోట్లు కంపెనీలు ఎగ్గొడితే ఆ రుణాలను రద్దు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కనీసం రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో సమైక్య ఎస్టిసి, పొగాకు బోర్డులను రంగంలో దించి పొగాకు కొనుగోలుకు సిద్ధం కావటం లేదని తెలిపారు. ఇటీవల కాలంలో సిగరెట్లపై జిఎస్టి 40 శాతం వేయడం జరిగింది. దాంతో వ్యాపారులకు ఆదాయం ,సిగరెట్ తాగే వాళ్లకు భారాలుగా మారింది కానీ పొగాకు రైతులకు మాత్రం ఏమీ ఉపయోగ లేదన్నారు. రైతులు కనీసం కుటుంబాలు గడుపుకోవడానికి కూడా కష్టంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో వారిని ఆదుకోవాలని రాజకీయాలకు అతీతంగా నిరసనలు తెలియజేస్తున్న చలనం కలగడం లేదని అందుకే జూన్ ఒకటో తేదీన పొగాకు బోర్డు కార్యాలయానికి రాయబారం జరుపుతున్నామని దీనిలో పొగాకు రైతులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిన అవసరం ఉందన్నారు. గిట్టుబాటు ధర ప్రధాన అంశంగా సాగుతున్న ఈ కార్యక్రమాన్ని రైతులు వివిధ రూపాలలో గుంటూరు చేరుకొని రాయబార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జయంతి బాబు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు పమిడి వెంకట్రావు, కందుకూరు నియోజకవర్గం రైతు సంఘం కార్యదర్శి మాదాల రమణయ్య సిఐటియు ఎస్ఏ గౌస్ భాష నాయకులు పాల్గొన్నారు.

## కుల,మతాలను రెచ్చగొట్టే సంస్కృతి గొడ్డలి పార్టీదే

* తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య



**కందుకూరు,మే 29 (జాతీయవార్త):** కందుకూరు పొగాకు బోర్డు వేలం కేంద్రం 27లో ఇటీవల జరిగిన సంఘటనను ఎమ్మెల్యేకు ఆపాదించడం సరికాదని నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య శుక్రవారం ఓ ప్రకటనలో వైసిపి నాయకులపై మండిపడ్డారు. గిట్టుబాటు ధర కల్పించడం కోసం సంఘీభావం అని చెప్పి రైతులను బెదిరించే సంస్కృతి వైసిపికి అలవాటని ఆయన ఆరోపించారు. రైతుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేస్తే అది ఎమ్మెల్యే పెట్టించారని, అది కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై తప్పుడు కేసులు పెట్టించారని కొత్త డ్రామాకు తెరలేపిన గొడ్డలి పార్టీ నాయకులకు గత ప్రభుత్వంలో పెట్టిన కేసులు, అరాచకాలు గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వం లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలపై జరిగిన దారుణాలు ప్రజలు గుర్తుపెట్టుకొని 11 సీట్లు మాత్రమే పరిమితం చేశారని, ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు తీర్పునిచ్చిన ఆ పార్టీ నాయకుల్లో మార్పు లేదని అన్నారు. దళితులు గొంతు కోసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసింది వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ అనంతబాబు కాదా అని ప్రశ్నించారు. కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్ ను నడిరోడ్డుపై చిత్రహింసలు పెట్టి ఆయన చావుకి వైసిపి కారణం కాదా? కోడి కత్తి డ్రామా తో పేద దళిత బిడ్డ శ్రీనివాసుని ఐదేళ్లుగా జైల్లో మగ్గ పెట్టి తల్లిదండ్రులను కష్టాలపాలు చేసింది ఎవరు? వరప్రసాద్ అనే దళిత వ్యక్తి అక్రమ ఇసుక దందాను ప్రశ్నించేందుకు శిరోమండనం చేసి అవమానించింది ఎవరు? జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో దళిత మహిళ నాగమ్మను దారుణంగా అత్యాచారం చేసి కిరాతకంగా చంపేస్తే ఆ కుటుంబాన్ని జగన్మోహన్ రెడ్డి పరామర్శించారా? జగన్మోహన్ రెడ్డి నివాసానికి కూతవేటు దూరంలో దళిత యువతపై గ్యాంగ్ రేప్ జరిగితే రక్షణ ఎక్కడా? గుంటూరులో బీ.టెక్ దళిత విద్యార్థిని రమ్యను నడిరోడ్డుపై ఆగస్టు15నాడు దారుణ హత్య చేసింది మీ ప్రభుత్వంలో కాదా? గత జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో హత్యకు, అత్యాచారాలకు బలైన దళిత, బడుగు బలహీన వర్గాల కుటుంబాలను ఎప్పుడైనా పరామర్శించారా? అంతెందుకు కందుకూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ నాయకులపై మీరు మోపిన కేసులు అందరికీ తెలిసినవేనన్నారు. ఇకనైనా కుల,మత రాజకీయాలు మానుకొని, అభివృద్ధి, ప్రజా సమస్యలపై సలహాలిస్తే స్వీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక, నీచ రాజకీయాలకు తెరలేపుతూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం మానుకోవాలని హెచ్చరిస్తున్నాం.అలా కానిపక్షంలో కందుకూరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు మిమ్మల్ని చీత్కరించుకునే పరిస్థితి వస్తుందని అన్నారు.

## మహానాడు విజయవంతం

* ఇంచార్జ్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు



**కందుకూరు, మే29 (జాతీయవార్త):** రాష్ట్రవ్యాప్తంగా హైబ్రిడ్ విధానంలో వర్చువల్గా నిర్వహించిన మహానాడు కార్యక్రమం రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్లలో డిజిటల్ విధానంలో జరిగిన ఈ మహానాడుకు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం 6 క్లస్టర్కు రావడం అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి క్లస్టర్ ఇంచార్జ్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివృద్ధి మరియు సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు శుక్రవారం ఓ ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందు కూరు నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. కందుకూరు నియోజకవర్గం రాష్ట్రంలో నాలుగవ స్థానం పొందేందుకు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీనివాసులకు పరామర్శ

**ఉలవపాడు, మే 29 (జాతీయవార్త):** 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఇటీవల హార్ట్ సమస్యతో బాధపడుతూ మూడు వాల్స్ దెబ్బతిని ఇబ్బందికరంగా ఉన్న సందర్భంలో ఒంగోలు హాస్పిటల్ నందు చికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. భారత చైతన్య యువజన పార్టీ ప్రకాశం జిల్లా కన్వీనర్ చల్ల హరి, యాదవ జేఏసీ జిల్లా నాయకులు దూళ్ల అప్పారావు, ఎంఆర్పిఎస్ నాయకులు రాజబాబు, జిల్లా బీసీ నాయకులు రాము, శివ తదితరులు కరేడు గ్రామానికి వచ్చి మిరియం శ్రీనివాసులను శుక్రవారం పరామర్శించారు. త్వరగా కోలుకొని ప్రజా ఉద్యమాల్లో మమేకం కావాలని ఆకాంక్షించారు.



## అభివృద్ధి చూసి ఓర్వలేక విమర్శలు

* బురదజల్లే రాజకీయాలు మానుకోండి * మీ మాయ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు * మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం (చిన్నా), యూనిట్ ఇంచార్జ్ ప్రగడ శ్రీనివాసులు





**వలేటివారిపాలెం, మే 29 (జాతీయ వార్త):** గత ఐదేళ్లలో మీరు చేయలేనిది కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచినేటి వరకు రెండేళ్లలో అభివృద్ధి చేసిచూపించామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, టిడిపి యూనిట్ ఇన్చార్జి ప్రగడ శ్రీనివాసులు శుక్రవారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. కూటమిప్రభుత్వంపై మా నాయకుల పై బురదజల్లేరాజకీయాలు మానుకోవాలని మీ మాయమాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు.గురువింద గింజ తన కిందనున్న మచ్చేరగానట్టుగా వైకాపా నాయకుల తీరు ఉందనిఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లవైకాపాలనలో కందుకూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలవెనుకబాటుకు గురిచేసిన వైకాపా నాయకులునేడు నియోజకవర్గంలో అత్యంత వేగంగా జరుగుతున్నఅభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక సొంత సోషల్ మీడియా ద్వారా ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని వాటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలువిశ్వసించరని పేర్కొన్నారు. ఆ నాయకులుచేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేస్తూ నియోజకవర్గంలోఆగిపోయిన శాశ్వత అభివృద్ధి పనులను ఏమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు పరుగులు పెట్టిస్తున్న విషయంప్రజల హృదయాలలో ఉందన్నారు. వైకాపానాయకులు 18 వేల ఓట్ల ఓటమిని భరించలేకఅసూయతో బురదజల్లే రాజకీయాలు ఇకనైనామానుకుని, నిర్మాణాత్మక ప్రతిపక్షంగా హుందాగావ్యవహరించాలన్నారు. లేనిపక్షంలో ప్రజలే వారికిమరోసారి తగిన బుద్ధి చెబుతారన్నారు.

## పశువైద్యశాలల ఆకస్మిక తనిఖీ

**లింగసముద్రం, మే 29 (జాతీయవార్త):** మండలంలోని చిన్నపవని, లింగసముద్రం పశువైద్యాశాలలను వలేటివారిపాలెం పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎంతోటి చెన్నకేశవులు తనఖీ చేశారు. శుక్రవారం ఆయన చిన్నపవనిలోని పశువైద్యశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సుబ్రహ్మణ్యం, లైవ్ స్టాక్ అసిస్టెంట్ శీనయ్యకి పలు సూచనలు చేశారు. వేసవి కాలంలో పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటితోట్లలో నీరు నింపాలని తెలిపారు. వేసవిలో ఉదయం 10గంటలలోపు, సాయంత్రం 4గంటల తర్వాత మాత్రమే పొలాలకు మేతకు పశువులను వదిలేలా పశు పెంపకందారులకు సూచన చేయాలన్నారు. అనంతరం లింగసముద్రం పశువైద్యాశాలని తనఖీ చేశారు. పశు వైద్యసిబ్బంది వినోద్, చౌడయ్య, రామకృష్ణ, కిరణ్ ఉన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546